నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా



## ఉప్పాడ చీరను కొనుగోలు చేసిన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**– ప్రతి ఒక్కరు చేనేత దుస్తులు ధరించి చేనేతను ప్రోత్సహించాలని వినతి**

**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** బుధవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విజయవాడలో "గాంధీ భూణాకర్ మేలా" జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. దానిలో భాగంగా ఉప్పాడ నుండి కొత్తపల్లి గ్రామానికి చెందిన మల్లెల నాగేంద్ర అనే చేనేత కార్మికుడు ఉప్పాడ చేనేత చీరలతో విజయవాడ స్టాల్లో పాల్గొన్నారు. ఈ స్టాలుకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మల్లెల నాగేంద్ర వద్ద ఉప్పాడ జాంధాని చీరను చూసి 20 వేల రూపాయలకు కొనుగోలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ చేనేత చీరలు చూస్తుంటే ఎంతో ఆనందం వేస్తుందని, చేతితో ఎన్నో కలలను చీరలపై చూపిస్తూ ఒక రకమైన చేనేత వస్త్రాల అందాలను చూసేకొలది చూడాలనిపిస్తుంది అని చంద్రబాబు అన్నారు. అలాగే ప్రతిఒక్కరు చేనేత దుస్తులను ధరించి చేనేతను ప్రోత్సహించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు.

## ఆర్.కె.సోలార్ సిస్టమ్స్ కొనుగోలుతో
# కరెంట్ బిల్ నుండి విముక్తి








**- సోలార్ సిస్టంతో ఎన్నో లాభాలు - ఆర్కే సోలార్ సిస్టమ్ ఎండి రాజకుమార్**

**అమలాపురం, మేజర్న్యూస్ :**

కరెంట్ బిల్లు నుండి విముక్తిపొందడానికి కేంద్ర ప్రభుత్వం వినియోగదారు లకు సోలార్ సిస్టమును తీసుకురావడం జరిగిందని ఇది వారికి మంచి సదా అవకాశమని ఆర్కే సోలార్ సిస్టం యాజమాన్యం ఎస్ రాజకుమార్ అభిమన్యు పేర్కొన్నారు. గురువారం అమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఆర్కే సోలార్ సిస్టం కార్యా లయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా ఇంటి పైన సోలార్ పరికరాలు కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ కల్పించిందన్నారు. ఈ పథకం ద్వారా 78 వేల రూపాయల వరకు వినియోగదారులు సబ్సిడీ పొందవచ్చు అన్నారు. సోలార్ సిస్టం తీసుకున్న వారికి కొన్ని హామీలతో బాండ్ రూపంలో వినియోగదారుడికి అందిస్తామన్నారు. ఆర్కే కంపెనీ డీలర్ వారం రోజుల్లో 24 గంటలు వినియోగదారులకు అందుబాటులో ఉంటారని, వినియోగదారుడు ఏదైనా సమస్య తమ కంపెనీకి మెయిల్ చేస్తే 48 గంటల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. వినియోగదారులు చాలా సిస్టం ద్వారా కోల్పోయిన యూనిట్లకు పరిహారం వారి ఖాతాకు జమ చేస్తామన్నారు. వారిచ్చే బాండుఅయిదేళ్ళ వరకుచెల్లు బాటులో ఉంటుందని అభిమన్యు తెలిపారు. ఈ కార్య క్రమంలో శ్రీధర్, రాజారెడ్డి, పి.నరసింహరాజు,ఎన్వి రంగారావు, సాయి సురేష్ తోపాటు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో యాక్సెంచర్ మీట్ -2025

**- నైపుణ్యమే ప్రగతికి మార్గం - అయ్యగారి మాధవి, అసోసియేట్ డైరెక్టర్**



**కాకినాడ, మేజర్న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో బెంగళూరు యాక్సెంచర్ బృందం వారిచే "యాక్సెంచర్ మీట్ ఈవెంట్ -2025" నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలఆధ్వర్యంలో"యాక్సెంచర్ మీట్ ఈవెంట్ -2025" ఘనంగా జరిగింది.లక్ష్మి నారాయణ నగర్లో గల వివిఎస్ఆర్ కన్వెన్షన్లో సుమారు వెయ్యి మంది డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులతో జరిగిన ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి మాట్లాడుతూ" డిగ్రీతో పాటు ఉద్యోగం అనే లక్ష్యంతో సాగుతున్న ఆదిత్య డిగ్రీ కళాశాలలలో క్యాంపస్ ఇంటర్వ్యూలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, డిగ్రీలో చేరిన మొదటి రోజు నుండి క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామని అన్నారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన యాక్సెంచర్ అసోసియేట్ డైరెక్టర్ అయ్యగారి మాధవి మాట్లాడుతూ యాక్సెంచర్ కంపెనీ గురించి, తమ కంపెనీలో ఎంపిక ప్రక్రియ మరియు పనిచేసే వాతావరణంగురించి విద్యార్థులకు వివరించారు. గౌరవ అతిధిగా విచ్చేసిన యాక్సెంచర్ రిక్రూటింగ్ సీనియర్ ఎనలిస్ట్ హెచ్ మంజుల విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.కృత్రిమ మేధ,కోడింగ్ భాషలకు సంబంధించిన సాంకేతికత అంశాలను తెలియజేశారు. సందర్భంగా అకడమిక్ డైరెక్టర్డాక్టర్నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలలో విద్యార్థులకు కంపెనీ ఆధారిత శిక్షణ ఇస్తామని, ఆదిత్య అంటేనే ఉద్యోగాలనే స్థాయికి డిగ్రీ విద్యను తీసుకువచ్చామని అన్నారు.ఈ విధమైన సదస్సుల వలన కంపెనీ ఆశించే విద్యార్థులను తయారు చేయవచ్చని అన్నారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన యాక్సెంచర్ కంపెనీ ప్రతినిధులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, ప్లేస్మెంట్ ఆఫీసర్స్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అవయవ దానం చేసిన శ్రీలక్ష్మి బల్లముడి



**కాకినాడ రూరల్,మేజర్న్యూస్:** అవయదానం చేసిన బల్లముడి శ్రీలక్ష్మి ఎందరో విద్యార్థులకు ఓనమాలు నేర్పారు. ఆమె అవయదానం ఎందరికో స్ఫూర్తినిచ్చింది. బుధవారం ట్రస్ట్ హాస్పిటల్లో ఆమెకు సర్జరీ చేసి బంధువులకు ఆమె మృతదేహాన్ని అప్పగించారు. శ్రీలక్ష్మికి భర్త యలమంచలి రాంబాబు, కుమారుడు వై.సత్యరాయ ప్రకాష్, తమ్ముడు బళ్లమూడి నాగేశ్వరరావు, చెల్లెలు నాగమాగి కలారు ఉన్నారు. శ్రీలక్ష్మి బల్లముడి మే 15, 1956న కృష్ణా జిల్లా, మాడి చెర్ల గ్రామంలో జన్మించారు. ఎం.ఎ., బిఈడి చేశాక శ్రీలక్ష్మి ఖాళీ సమయాల్లో విద్యార్థులకు ట్యూషన్ చెప్పడం ప్రారంభించింది. ఆమె ఉపాధ్యాయ వృత్తిని అధికారికంగా జూన్ 1983లో ముడి నేపాలీలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో ప్రారంభించారు. ఆమె తర్వాత తదుపరి విద్యను అభ్యసించింది, 1989 నాటికి రాజకీయాలు మరియు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్లో ఎం.ఎ. డిగ్రీలు, అలాగే ఎంఈడీ కూడా సాధించింది. ఆమె జిల్లా పరిషత్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి, వివిధ గ్రామాలలో రెండవ తరగతి ఉపాధ్యాయురాలిగా పనిచేసి అసంఖ్యాక విద్యార్థులకు స్ఫూర్తినిచ్చింది.ఆమె విశిష్టమైన రచనలు ఆమెకు పదోన్నతులు తెచ్చిపెట్టాయి, చివరికి కిర్లంపూడి మండలం వేళంగిలో స్కూల్ అసిస్టెంట్గా చేరారు. 1996లో రాధాకృష్ణ దినోత్సవం రోజున ప్రతిష్టాత్మకమైన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు మరియు సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డుతో సహా అనేక అవార్డులతో ఆమె ఆదర్శప్రాయమైన సేవను గుర్తించారు. జూన్ 5, 2024 న శ్రీలక్ష్మికి అకస్మాత్తుగా బ్రెయిన్ హెమరేజ్ వచ్చి కోమాలోకి జారుకుంది. వైద్యులు బ్రెయిన్ డెడ్గా ప్రకటించడంతో, ఆమె అవయవాలను దానం చేయాలని, తద్వారా ఇతరులకు జీవితాన్ని బహుమతిగా ఇవ్వాలని ఆమె కుటుంబసభ్యులు కరుణాపూర్వక నిర్ణయం తీసుకున్నారు. ఒక కిడ్నీని వైజాగ్లోని ఒమ్నీ ఆర్కే ఆస్పత్రికి తరలించగా, మరో కిడ్నీ, లివర్ అవయవాలను ట్రస్టీ ఆస్పత్రిలో అమర్చారు.

## ప్రపంచ కవిగా పేరొందిన రవీంద్రనాథ్ ఠాగూర్



**కాకినాడ, మేజర్న్యూస్ :** గీతాంజలి పద్య కావ్యానికి నోబుల్ బహుమతి రవీంద్రనాథ్ ఠాగూర్కు రావడంతో విశ్వకవిగా ఖ్యాతి నొందారని గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్లో బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఠాగూర్ దేశభక్తుడని, దేశం కోసం ఎన్నోవ్యయప్రయాసలొనర్చిమనసంస్కృతిని, సంప్రదాయాలను నిలబెట్టారని అన్నారు. ఠాగూర్ గొప్ప ప్రకృతి ఆరాధకులని, రచన, కథలు, గేయాలు, కవిత్వం, నవల, నాటకం, సంగీతం ఇలా ప్రతి అంశంలోనూ పట్టు సాధించారని సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## "జాతి నిర్మాణంలో మహిళల యొక్క పాత్ర" పై ఇండక్షన్ ప్రోగ్రామ్



కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్టియుకె ప్రాంగణంలో బుధవారం ఉదయం అలూమ్ని ఆడిటోరియం నందు మొదటి సంవత్సరం బీటెక్ మరియు మెడికల్ విద్యార్థులకు "జాతి నిర్మాణంలో మహిళల యొక్క పాత్ర" అనే అంశంపై ఇండక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. కార్యక్రమానికి ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్జి. మురళీకృష్ణ ముఖ్యఅతిథిగాను, విశిష్ట అతిథిగా రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారిణి సి.రామలక్ష్మి, ఐఎఫ్ఎస్ విచ్చేయగా గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ.కెవి.రమణ, ఇఓ & డబ్ల్యుజి డైరెక్టర్ ప్రొ.ఎం.స్వరూపారాణి, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్.మోహన్రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.యు. వి. రత్నకుమారిలు విచ్చేశారు. యుసిఇకె పెట్రోలియం ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. కె. కృష్ణభాస్కర్, కెమిస్ట్రీ విభాగాధిపతి డా.ఎస్. సత్యవేణిలు కో-ఆర్డినేటర్లుగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ప్రొ. కెవిఎస్జి. మురళీకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జెఎన్టియుకెలో విద్యనభ్యసించి ఎంతోమంది ఐఏఎస్, ఐపిఎస్ మరియు వివిధ రంగాలలో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తును ఉన్నతంగా మలచుకోవాలన్నారు. జెఎన్టియుకె యుసిఇకె కళాశాలలో ప్రవేశం పొందడం ఎంతో అదృష్టమన్నారు. విశిష్ట అతిథి సి. రామలక్ష్మి మాట్లాడుతూ జీవితంలో తల్లిదండ్రుల యొక్క ప్రాముఖ్యత, విద్య, క్రీడల యొక్క ఆవశ్యకత, రాజకీయాలలో యువత నిర్వర్తించాల్సిన బాధ్యత, లింగ వివక్షత మరియు ఎన్నికలలో మహిళల యొక్క పాత్రపై విశదీకరించారు. భారతీయ ఆర్థికాభివృద్ధిలో మహిళల ద్వారా అందే జిడిపి సుమారు 18% ఉందని తెలిపారు. వివిధ రంగాలలో నిష్ణాతులైన మహిళల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఇంద్రనూయి, నిర్మలా సీతారామన్, కాకినాడ వాస్తవ్యులైన దుర్గాబాయ్ దేశముఖ్, డొక్కా సీతమ్మ, అంజలీ దేవి మొదలగు మహిళల నుంచి స్ఫూర్తి పొందాలన్నారు.తల్లిలా కూడా చూసుకునేతండ్రి,తండ్రిలాకూడా కాపాడే తల్లులను గౌరవించాలన్నారు. భారతదేశంలో 3శాతం ఉన్న మహిళా ఇంజనీర్లు ప్రస్తుతం 18 శాతానికి పెరిగారన్నారు. మిషైల్ ఉమెన్ ఆఫ్ ఇండియా థెస్సీ థామస్ సాధించిన సాంకేతిక అభివృద్ధిపై విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. ఎవరిపై వారికి స్వీయ నమ్మకం ఉండాలని, వెదురులాగా ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలని, మార్పు మనతో మొదలు కావాలని పిలుపునిచ్చారు. సమయపాలన పాటించాలని, నీరు మరియు ఆహారాన్ని వ్యర్థం చేయకూడదన్నారు. పట్టుదలతో ముందుకు సాగాలని, ఓటమికీ భయపడకుండా లక్ష్యాన్ని చేరుకునేలా ప్రయత్నించాలని, ఒక ప్రణాళికను సిద్ధం చేసుకుని నిత్య విద్యార్థికి కొత్త విషయాలపై పట్టు సాధిస్తూ ఆధునికప్రపంచీకరణ సవాళ్లను ఎదుర్కోవాలన్నారు. అనంతరం ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి. మురళీకృష్ణ, రెక్టార్ ప్రొ. కె.వి. రమణ మరియు అధికారులు సి.రామలక్ష్మిని సత్కరించారు. ఈకార్యక్రమంలో రెక్టార్ ప్రొ. కె.వి.రమణ, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాథ్, ఓఎస్డ ప్రొ.డి.కోటేశ్వరరావు, డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, యుసిఇకె, ఐడియల్ కాలేజీ, క్రైట్ కళాశాల, రంగరాయ మెడికల్ కళాశాలలకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా



కాకినాడ,మేజర్న్యూస్ : గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్ల పై నిఘా పెట్టినట్లు కాకినాడ రెవెన్యూ డివిజన్ అధికారి ఇట్ల కిషోర్ తెలిపారు.బుధవారం కాకినాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో ఐ.కిషోర్, వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి డివిజన్ స్థాయి పీసీ, పీఎన్డీటీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఆడ శిశువు పట్ల వివక్షతతో జరిగే భ్రూణ హత్యలను నివారించడంతో పాటు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం అమలుకు పటిష్ట చర్యలు చేపట్టాలని, చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, డివిజన్ స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. కాకినాడ డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందిన మొత్తం 111 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని, ఇందులో 11 ప్రభుత్వ ఆసుపత్రిలలో ఉన్నాయన్నారు. ఏప్రిల్ నెల నుంచి జూలై నెల వరకు 2 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా 106 స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. పిండ లింగ నిర్ధారణ చట్టంపై ప్రతి గ్రామ స్థాయిలో వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ, స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆర్డీవో తెలిపారు. డి.ఐ.ఓ. (ఇంచార్జ్), డా. ఆర్.శ్రీనువాస నాయక్ మాట్లాడుతూ గత మీటింగ్ కు సంబంధించిన అంశాలను కమిటీ ముందు చర్చించి మరియు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఈ చట్టం గురుంచి ప్రచారం చేస్తామని ఏదైనా స్కాన్నింగ్ సెంటర్లో అవకతవకలు గుర్తించిన యెడల టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 33 665 కు తెలియజేయాలని తెలిపారు.సమావేశంలో రేడియాలజిస్టు (అసిస్టెంట్ ప్రొఫెసర్), జిజిహెచ్, డా.న్యూరిష బేగం, కాకినాడ, పెద్దాపురం,తాళ్ళరేవు సీడీపీవోలు జి.ఉష, ఏ.జ్యోతి,డి.సుజాత, ఐసీడీఎస్ సూపర్వైజర్,ఎన్. పద్మశ్రీ, ఐసీడీఎస్ సూపర్వైజర్,కాకినాడ, హెల్త్ ఎడ్యుకేటర్స్ పి.సత్యవతి, మానిటరింగ్ కన్సల్టెంట్ ఎల్. శృతి, ఓ.వెంకటేశ్వర్లు, ఎమ్.పి.హెచ్.ఏ పాల్గొన్నారు.

## కెనాల్ రోడ్డు పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత - కమిషనర్ భావన



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ-సామర్లకోట కెనాల్ రోడ్డును పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత నగర ప్రజలపై ఉందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ సూచించారు. బుధవారం ఉదయం ఆరు గంటల నుంచే కమిషనర్ వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా సామర్లకోట కెనాల్ రోడ్డును కమిషనర్ పరిశీలించారు. కెనాల్ రోడ్డులో చెత్త వేయకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సీఎస్ఆర్ నిధుల ద్వారా కాలువ వెంబడి ఏర్పాటు చేయబోయే ఫెన్సింగ్, ప్లాంటేషన్ పనులపై పలు సూచనలు చేశారు. అలాగే పారిశుధ్య పనుల తనిఖీల్లో భాగంగా పీఆర్ కళాశాల, డీఎంహెచ్ఓ పరిసర ప్రాంతాల్లో డస్ట్బిన్ల నిర్వహణ, చెత్త సేకరణ పనులను పరిశీలించారు. వెహికల్ గార్బేజ్ లిఫ్టింగ్ వివరాలను ఎంహెచ్ఓ పృథ్వీచరణ్ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డయేరియాకి గురైన 86 మందికి చికిత్స



కాకినాడ, మేజర్ న్యూస్ : గడిచిన జూలై మాసంలో కాకినాడ పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షాలు, కలుషితమైన నీరు, ఆహారం తీసుకోవడం కారణంగా అతీసారం (డయేరియా)కి గురైన 86మందికి కాకినాడ ప్రభుత్వాసుపత్రి ద్వారా చికిత్స అందించినట్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వర్షాలు, కలుషితమైన నీరు, ఆహారం తీసుకోవడం కారణంగా అతీసారం వ్యాధి బారిన పడుతున్నారన్నారు. వాంతులు, నీళ్ల విరోచనాలు, పొట్ట నొప్పి, అతి నీరసం ఈ వ్యాధి లక్షణాలని ఇది త్వరితగతిని వ్యాప్తి చెందడం వలన అనేక మంది ఆసుపత్రుల పాలయ్యారని ఆమె తెలిపారు. జీజీహెచ్ లో అడ్మిట్ అయిన 86 మందిలో 11 మందికి తీవ్రమైన అస్వస్థతతో పాటు ప్రాణాపాయ స్థితిలో మూత్రపిండాలు (కిడ్నీ) ఇబ్బందికి గురయ్యారన్నారు. వీరికి జనరల్ మెడిసిన్ విభాగం డాక్టర్స్ అధ్వర్యంలో డయాలసిస్, స్లైడ్ విధానాలతో చికిత్స అందించడంతో పాటు నిరంతరం ఐసియు పర్యవేక్షణలో సేవలు అందించి వారిని సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జ్ చేసినట్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి తెలిపారు. ఈ అతిసార వ్యాధితో పాటు వాళ్ళకున్న ఇతర రుగ్మతలు (గుండె ఇబ్బంది, మధుమేహం) మొదలగు వాటికి కూడా మెడికల్ ఐసీయులో చికిత్స చేసి డిశ్చార్జ్ చేశామన్నారు.

## పాస్పోర్ట్ పడిపోయినది

ఇల్లూరి దీపక్ రెడ్డి S/o వెంకటరమణ రెడ్డి అను నేను గత నెల 25వ తేదీన బాలాజీనగర్లో గల మా ఇంటి నుండి సర్పవరం జంక్షన్ వద్ద గల జిరాక్స్ షాపునకు వెళుతుండగా మార్గమధ్యలో పాస్పోర్ట్ ఎక్కడో పడిపోయినది. దొరికిన వారు క్రింద ఇవ్వబడిన ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు.

ఫోన్ నెం : 9492664345

ఇల్లూరి దీపక్ రెడ్డి S/o వెంకటరమణ రెడ్డి,
డోర్ నెం : 2-333, బాలాజీనగర్,
3వ ఎపిఎస్పీ ఎదురుగా, కాకినాడ - 533005
ఫోన్ నెంబరు : 9492664345
నోటరీ చేయించిన తేదీ : 02-08-2024

## క్షమ గుణాన్ని అలవర్చుకోవాలి




**కాకినాడ, మేజర్ న్యూస్ :** శాంతియుత జీవనానికి ప్రతి ఒక్కరూ క్షమాగుణాన్ని అలవరుచుకోవాలని ఆధ్యాత్మికవేత్త గల్లా సుబ్బారావు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోటు క్లబ్ వాకర్స్ ఆధ్వర్యంలో ప్రపంచ క్షమాపణ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దైనందిన జీవితంలో కోపతాపాలు సహజమని, ఇవి శృతి మించితే అశాంతితో బాటు బిపి, మధుమేహం వంటి రోగాలు కూడా వేధిస్తాయని అన్నారు. శాంతియుత గుణంతో మానవ సంబంధాలు పెంపొందిస్తాయని సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, శిరీష, ఓం నమశ్శివాయ, నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హరిత విప్లవ పితామహుడు ఎమ్మెస్ స్వామినాథన్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** 1925 ఆగస్టు 7న కుంభకోణంలో జన్మించిన ఎమ్మెస్ స్వామినాథన్ బెంగాల్లో తీవ్రమైన బియ్యం కొరత కారణంగా వేలాదిమంది ఆకలితో మరణించడంతో వ్యవసాయ పరిశోధన చేసిన గొప్ప సైంటిస్ట్ అని ఇందుగల ప్రసాద్ నాయుడు పేర్కొన్నారు.

రమణయ్యపేట ఏపీఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వామినాథన్ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతులు ఎక్కువ దిగుబడిని ఉత్పత్తి చేసేలా సహాయపడే వివిధ రకాల విత్తనాలను అభివృద్ధి చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. భారతరత్న, రామన్ మెగసే వంటి అత్యుత్తమ పురస్కారాలను అందుకున్న స్వామినాథన్ 98 సంవత్సరాల వయసులో కాలం చేశారని ప్రసాద్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపదను లూటీ చేస్తున్న కార్పొరేట్ వ్యవస్థను తరిమికొట్టాలి

**– దేశ రైతంగాన్ని కాపాడుకోవాలి**
**– సిపిఐ కాకినాడ జిల్లా జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి – ఈ నెల 9న క్విట్ కార్పరేట్ : సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్ సభ్యులు డేగ ప్రభాకర్**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** నరేంద్ర మోడీ ప్రధానిగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు నుండి గౌతమ్ అదాని, అంబానీ సోదరులు, వేదాంత అనిల్ అగర్వాల్ తదితర బడా కార్పొరేట్ వ్యవస్థలకు మోడీ పనిచేస్తూ వారికి రాయితీలు కల్పిస్తూ లక్షలాది రూపాయలు రుణాలు మాఫీ చేస్తూ దేశ సంపదను వారికి తాకట్టు పెడుతున్నారని, మోడీ విధానాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని దేశంలో రైతాంగం తీవ్రంగా అప్పుల్లో కూరుకుపోయిందని, ఆ రైతాంగాన్ని కాపాడుకోవాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి సత్యనారాయణ మూర్తి పిలుపునిచ్చారు.

బుధవారం ఉదయం స్థానిక అన్నదాన సమాజంలో కాకినాడ జిల్లా జనరల్ బాడీ సమావేశం పార్టీ జిల్లా కార్యదర్శి కే బోడకొండ అధ్యక్షతన జరిగింది. ఉదయం నుండి వర్షం తీవ్రంగా పడుతున్నప్పటికీ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా జె.వి.సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఎప్పుడూ లేనంతగా దేశంలో నిరుద్యోగం 43% పెరిగిందని మొన్న రైల్వే ఫోర్త్ క్లాస్ ఉద్యోగాలు భర్తీ చేస్తే పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయని అంటే నిరుద్యోగం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవాలన్నారు. కేంద్రంలోనేడు ఎన్డీఏ ప్రభుత్వం ఉందని గతంలోగా బిజెపియే ప్రభుత్వం ఉండుంటే ఈపాటికి రాజ్యాంగం మౌలిక స్వరూపం మార్చివేసి మనుధర్మ శాస్త్రాన్ని పెట్టే విధంగా ఆర్ఎస్ఎస్




కుట్ర పన్నిందని ఆయన అన్నారు. మోడీ విధానాలతో దేశంలో ఉన్న రైతాంగం కార్మికలోకం తీవ్రంగా విభేదించారని అందుకే బిజెపికి పూర్తి మెజార్టీ ఇవ్వలేదన్నారు. ఈసారి ప్రతిపక్షానికి 240 సీట్లతో గౌరవప్రదమైన స్థానాలు కల్పించారని దీంతో పార్లమెంట్లో ప్రతిపక్షాలకు ప్రశ్నించే అవకాశం ఏర్పడిందన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉపాధి లేక అసంఘటిత రంగ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ సామాజిక భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పథకాలు తప్ప అభివృద్ధి చేయలేదని రాష్ట్రాన్ని ఆర్థికంగా తీవ్ర అప్పులు పాలు చేశారని ఆయన విమర్శించారు. నేడు అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు శ్వేత పత్రాలతో ధరల భారాన్ని ప్రజలపై రుద్దడానికి సిద్ధం అవుతున్నారని అన్నారు. వివిధ వర్గాల ప్రజల సమస్యలపై పోరాడిన చరిత్ర సిపిఐ కి ఉందని ఆయన తెలిపారు. దున్నేవాడిదే భూమి అనే నినాదంతో పేదలకు భూపంపిణీ చేసిన చరిత్ర సిపిఐకి దక్కుతుందన్నారు. సిపిఐ శతజయంతి ఉత్సవాలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ మాట్లాడుతూ కార్మిక సంస్కరణ పేరుతో కార్మిక చట్టాలను తీసివేసి కార్మిక హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా మోడీ పాలన ఉందన్నారు. మోడీ విధానాలను ప్రశ్నించే ప్రజాస్వామిక వాదులను అరెస్టు చేసి అక్రమంగా జైల్లో పెడుతున్నారని ఆయన తెలిపారు. ఈనెల తొమ్మిదిన క్విట్ కార్పొరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, రైతులు, కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని డేగ ప్రభాకర్ పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ పార్టీ శతజయంతిని పురస్కరించుకుని పార్టీ శాఖలను నిర్మాణం చేయాలని, పార్టీ సభ్యులను రాజకీయంగా సైద్ధాంతికంగా శిక్షణ ఇవ్వాలని ఆయన కోరారు. బూర్జవ పార్టీలకు డబ్బు ఎంత కీలకమైందో కమ్యూనిస్టు పార్టీలకు శాఖ గుండెకాయ లాంటిదని ఆయన పేర్కొన్నారు.

ఇంకా ఈ సమావేశంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కీర్ల కృష్ణారావు, జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సత్యనారాయణ, మున్సిపల్ కార్మిక నాయకులు బొబ్బిలి శ్రీనివాసరావు, కిషోర్,పప్పుఆదినారాయణ,టి.అన్నవరం, కే.అప్పల రాజు, పి.ఎస్. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** తన పుట్టినరోజు సందర్భంగా స్వగ్రామంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి సేవానిరతిని చాటుకున్నాడు అమలాపురం మండలం కొంకాపల్లికి చెందిన గుండుమోగుల బాలరాజు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు వీరాభిమాని బుధవారం తన పుట్టిన రోజు సందర్భంగా పదిమందికీ ఉపయోగపడేలా సామాజిక సేవా కార్యక్రమాన్ని చేపట్టాలని తలచిన బాలు గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయం వద్ద ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఉచిత వైద్య, రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు. షుగర్ వ్యాధిని గుర్తించే పరీక్షలు, రక్త పరీక్షలు, ఈసీజీ పరీక్షలు ఉచిత మెడికల్ క్యాంపులో నిర్వహించామని పరీక్షల అనంతరం అవసరమైనవారికి మందులను కూడా ఉచితంగా అందజేసామని బాలు వెల్లడించారు. కొంకాపల్లి గ్రామస్తులు, అమలాపురం పరిసర ప్రాంత ప్రజలు ఉచిత మెడికల్ క్యాంపు నందలి సేవలు వినియోగించుకుని బాలును అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నేతలు నల్లా శ్రీధర్, ఏడిద శ్రీను, గండి స్వామి, ఆకుల బుజ్జి, చిక్కాల సతీష్, ఆర్‌డిఎస్ ప్రసాద్, లింగోలు పండు, టిడిపి నేతలు నల్లాస్వామి, అల్లాడ శరత్, బొర్రా వెంకటేశ్వరరావు, బోణం సత్తిబాబు, చింతపల్లి సత్తిబాబు, పనసా బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**– గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు పిలుపు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఈ నెల 9న గిరిజన సంఘం, ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో రాజవొమ్మంగిలో నిర్వహించేప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఆదివాసి ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆదివాసీలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆదివాసి జేఏసీ జిల్లా కన్వీనర్ వంతు బాలకృష్ణలు అన్నారు. మంగళవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం వద్ద ఆదివాసి సంఘాల నాయకులు ఆదివాసి,ఉద్యోగులు ప్రజాప్రతినిధులు, ఆదివాసి దినోత్సవ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోతా రామారావు వంతు బాలకృష్ణ లు మాట్లాడుతూ, రాజవొమ్మంగిలో ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలకు, కులమతాలకు అతీతంగా నిర్వహించే ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో అందరు ఆదివాసి జేఏసీ నాయకులు, ఉద్యోగ,ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు గిరిజనులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ నాయకులు అలాగే ఉద్యోగ ఉపాధ్యాయులు వజ్రపు అప్పారావు, తొంట ఆదినారాయణ, కొండ్ల సూరిబాబు, చీడి శివ, దాసరి పైడిమల్లు, పి.రమణ, వెంకటేష్ తదితరులు వున్నారు.

## యుటిఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ షాన్ మోహన్

**– అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ ఐవి, సిటీ ఎమ్మెల్యే కొండబాబు, డిఈఓ రమేష్**




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్)స్వర్ణోత్సవాల సందర్భంగా ఆదివారం కచేరిపేటలో గల యుటిఎఫ్ జిల్లా కార్యాలయమైన వి.సూర్యనారాయణరాజు టీచర్స్ హెూంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ముఖ్యఅతిథిగాహాజరైరక్తదాన శిబిరం ప్రారంభించారు.ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులను అభినందించారు.ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు (ఐవి),కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ యుటిఎఫ్ ఆశయాలైన అధ్యయనం, అధ్యాపనం,సామాజిక స్పృహ అమలులో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. రక్త దాతలను అభినందించారు. యుటిఎఫ్ ఏ కార్యక్రమం తలపెట్టినా విజయవంతం అవుతుందన్నారు. సమస్యల సాధనలో ముందుండే యుటిఎఫ్ కార్యకర్తలు సేవల్లో కూడా ముందుండడం చాలా సంతోషమన్నారు. కూటమి ప్రభుత్వం తరపున ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి పూనుకుంటామన్నారు.డిఈఓ రమేష్ మాట్లాడుతూ విద్యా సంబంధిత విషయాలల్లోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా యుటిఎఫ్ ఉపాధ్యాయులు పాత్ర పోషించడం చాలా అభినందనీయం అన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జిజిహెచ్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డా.శారద,రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్ ఇంచార్జి శివప్రసాద్‌లు మాట్లాడుతూ ఒకరి రక్తదానం ముగ్గురి ప్రాణాలు నిలబెడుతుందన్నారు. ఉపాధ్యాయులు ఇటువంటి సేవలు చేయడం వల్ల రాబోయే తరం కూడా సేవా భావం తో నడిచే అవకాశం ఉందన్నారు. ఈ శిబిరంలో 62 మంది రక్తదానం చేసారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.వి.వి. నగేష్, టి.రవిచక్రవర్తి, రాష్ట్ర కార్యదర్శి టి.అన్నారాము, పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర వర్మ, జిల్లా గౌరవాధ్యక్షులు ఎం వి సాయిరాం, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వివి రమణ, కే.నాగమణి,యుటిఎఫ్ సీనియర్‌నాయకులు కె.సత్తిరాజు,జిల్లా కార్యదర్శులు పి.వి.సత్యనారాయణ, ఎస్.వీరబాబు, సి.హెచ్. సూరిబాబు, నూకరాజు, గోవిందరాజులు, గిరిధర్ గోపాల్, పెద్దిరాజు, సత్తిబాబు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. రక్తదాతలకు, జిజిహెచ్ మరియు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బందికి ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.వి.వి. నగేష్, టి.రవి చక్రవర్తి ధన్యవాదములు తెలిపారు.

## అమలాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా కొండేపూడి



**అమలాపురం, మేజర్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా ముఖ్య కేంద్రం అమలాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్టు కొండేపూడి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం ప్రెస్ క్లబ్ భవనంలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కొండేపూడి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులుగా చొల్లంగి అప్పాజీ, ప్రధాన కార్యదర్శిగా దొమ్మేటి వెంకటేశ్వరరావు (వెంకట్), కోశాధికారిగా గారపాటి నాగేశ్వరరావు (పండుబాబు),ఆర్గనైజింగ్‌కార్యదర్శిగా కడలిసూరిబాబు, ఉపాధ్యక్షులుగా కానుబోయిన దుర్గాప్రసాద్, పొలమూరి సురేష్, సంయుక్త కార్యదర్శిగా కుడుపూడి సుబ్బారావు,కార్యవర్గ సభ్యులుగా పెయ్యల వెంకటేశ్వరరావు, గుత్తుల మూర్తి, మోతా వెంకటేశ్వరరావు, ఊటాల చిరంజీవి, దడాల త్రిమూర్తులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు రంబాల నాగ సత్యనారాయణ, ముక్కామల చక్రధర్, వట్టికూటి గోవిందరావు, బోయి రాంబాబు, భీమా మహేష్, సమయమంతుల హరిప్రసాద్, వఫా అబ్బాస్, రెడ్డి బాబు, పిఎస్ నాయుడు, మట్టపర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో జర్నలిస్టులది కీలకపాత్ర – శ్రీకాంత్





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** సమాజాభివృద్ధితోపాటు ప్రభుత్వాలకు సకాలంలో సూచనలు చేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండేవారే జర్నలిస్టులని వారి సేవలు ఎప్పటికీ మరువలేమని రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు ఎస్.శ్రీకాంత్ అన్నారు. సీనియర్ జర్నలిస్టు సమాచారం పత్రిక ప్రతినిధి డాక్టర్ యాతగిరి పరశురామ్ 65వ జన్మదినోత్సవ కార్యక్రమం స్థానిక రోటరీ చేయూత భవన్‌లో డాక్టర్ రవికుమార్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీకాంత్ మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా జర్నలిజం రంగంలో ఉంటున్న పరశురామ్ గత రెండున్నర దశాబ్దాలుగా తమకి సూపరిచితులని అని చెప్పారు. వృత్తిని సమాజ సేవగా భావించిన వ్యక్తియని కొనియాడుతూ మా క్లబ్బులో సభ్యుడిగా ఉండటం గర్వించదగ్గ విషయం అన్నారు. చేయూత సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఎం రవి కుమార్ మాట్లాడుతూ సమాజ సేవతోపాటు స్వచ్ఛంద సంస్థల సేవ కూడా నిర్వహించడంలో ఎల్లప్పుడూ ముందు ఉంటారని ప్రతిఫలాపేక్ష ఎన్నడూ ఆశించరని అన్నారు. రత్నా ప్రింటింగ్ ప్రెస్ అధినేత రత్న ప్రసాద్ మాట్లాడుతూ అనేక సంస్థలలో సభ్యులుగా కొనసాగుతూ అందరికీ మంచి జరగాలి అన్న ఆలోచన చేయడమే అయిన ప్రధాన లక్ష్యమన్నారు. ఆయనలో ఆధ్యాత్మిక సేవతో పాటు సామాజిక సేవకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం ఆయనలోని ప్రత్యేకత అని శుభాకాంక్షలు తెలిపారు. యాతగిరి మద్వేష్ మాట్లాడుతూ చేయూత సంస్థను గురుకుల పాఠశాలగా అభివర్ణిస్తూ విద్యార్థుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేయడం తాను చదువుకున్న గురుకులం గుర్తుకు వచ్చిందని అన్నారు. ఇటువంటి ప్రాంగణంలో జన్మదినోత్సవ వేడుకలు జరుపుకోవడం అత్యంత శుభప్రదం అన్నారు అనంతరం రోటరీ చేయూత తరఫున శ్రీకాంత్ పలువురు పరుశురామ్ సన్మానించారు.పరశురామ్ మాట్లాడుతూ సమాజ సేవ చేసే వారి ఆశయాలు ఆలోచనలు సమాజానికి పరిచయం చేయడం ద్వారా ఆ సంస్థలకు మేలు చేకూరుతుందన్న విషయం నా నిత్యజీవితంలో జరిగిందని పలు ఉదాహరణలతో వివరించారు గత నాలుగు దశాబ్దాలుగా ఈ రంగం ద్వారా సమాజానికి సేవ చేశానన్న తృప్తితోపాటు రోటరీ వంటి సంస్థలో సభ్యునిగా కొనసాగడం అదృష్టంగా భావిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. అనంతరం టౌన్‌హాల్లో గొల్లబాబు అధ్యక్షతన పరశురామ్ కి అభినందన కార్యక్రమం జరిగింది. ఇందులో మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## వెలగపల్లి కాలువపై వంతెన నిర్మాణం చేపట్టరా?

**– ప్రమాదాలు అంచున గిరిజనులు రాకపోకలు**





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో వెలగపల్లి వద్ద కాలువపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని దేవీపట్నం మండలం వి.రామన్నపాలెం, పంచాయితీ వెలగపల్లి గ్రామంలోని లక్ష్మీపురం, గుంపెనపల్లి రోడ్డు మధ్యలో ఉన్న వాగు దాటడానికి బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలని టీడీపీ మాజీ ఎంపీపీ భర్త కొండ్ల చిన్నకొండారెడ్డి తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొండ్ల చిన్న కొండారెడ్డి మాట్లాడుతూ దేవీపట్నం మండలం పరిధిలోని వెలగపల్లి గ్రామంలో వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఎన్నో సంవత్సరాలుగా అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా సమస్య పరిష్కారం కాలేదని, ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టలేదన్నారు. వర్షాకాలంలో వర్షాలు పడి వాగు ఎగువ భాగంలో పొంగి అవతల గ్రామాలు గుంపెనపల్లి, లక్ష్మీపురం గిరిజనులు వాగు దాటి వెలగపల్లి గ్రామానికి పోవడానికి వీలుగాని పరిస్థితి నెలకొంది. వెలగపల్లి గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల రెండు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

వాగు దాటలేక డిఆర్ డిపో దగ్గరకు వచ్చి బియ్యం తీసుకోవాలన్నా చుట్టూ తిరిగి రావా ల్సిన పరిస్థితి వచ్చిందని, అలాగే గర్భిణీ స్త్రీలు, రోగులు రంప చోడవరం ఏరియా ఆసుపత్రికి వెళ్లాలంటే వర్షం వస్తే నీరు ఉధృతంగా రావడం వల్ల అవతలికి వెళ్లాలంటే చుట్టూ తిరిగి నాలుగు ఐదు కిలోమీటర్లు తిరిగి వెళ్లవలసిన పరిస్థితి నెలకొం దన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, ప్రజా ప్రతిని ధులు ఈ సమస్యలు పట్టించుకోవాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.

## మహిళ అభివృద్ధికి శిశు సంక్షేమ శాఖ పురోగమనానికి పాటుపడతాం

**– ఐసిడిఎస్ సిబ్బంది ప్రతిజ్ఞ**





**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మహిళా అభివృద్ధికి, శిశు సంక్షేమ శాఖ పురోగమనానికి పాటు పడటమే కాక ప్రజా అభ్యున్నతికి ఎనలేని సేవలు అందించగల వారమవుతామని త్రికరణ శుద్ధిగా ప్రతిజ్ఞ చేస్తున్నామని రాజవొమ్మంగి ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది బుధవారం ప్రతిజ్ఞ చేశారు. స్థానిక సిడిపిఓ దేవమణి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన రాజవొమ్మంగి గాంధీ సెంటర్ వద్ద ఐసిడీస్ సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. విధినిర్వహణలో మా విద్యుక్త ధర్మాన్ని పాటించి గర్భిణీలకు బాలింతలకుతల్లిపాల వలన బిడ్డకు తల్లికి కలిగే లాభాలు గురించి అవగాహన కల్పిస్తామని ప్రతి తల్లి కాన్పు జరిగిన గంటలోపు బిడ్డకు ముర్రు పాలు తాగించిన ట్లయితే బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని ఆరునెలల పాటు బిడ్డకు తల్లిపాలు మాత్రమే పట్టాలని అనంతరం అనుబంధ పోషక ఆహార పదార్థాలు అలవాటు చేయాలని రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని తద్వారా అన్ని దశల్లోనూ బిడ్డ ఆరోగ్యకరంగా ఉంటారని విషయాన్ని తెలుపుతానని ప్రతి గ్రామంలో బాలింతలను గుర్తించి వారి ఇంటికి వెళ్లి తగిన సలహాలు సూచనలు ఇచ్చి తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తానని ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించడంలో మా వంతు పాత్రను కొనసాగిస్తానని ప్రతిజ్ఞ చేశారు. సిడిపిఓ దేవమణి ఆధ్వర్యంలో తొలి తగ ఎంపీపీ స్కూల్ వద్ద ఉన్న అంగన్వాడి కేంద్రంలో తల్లిపాలు వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ప్రతి తల్లి బిడ్డకు రెండు సంవత్సరాల పాటు తల్లిపాలు పట్టించాలని, అంగన్వాడీలో అందజేసే పోషకపదార్థాలతో పాటు ఇంటి వద్ద పోషక విలువలు కలిగిన ఆకుకూరలు తీసుకోవాలన్నారు. ప్రతి గర్భిణీ, బాలింతలు ప్రభుత్వం అందజేస్తున్న అంగన్వాడి మెనూ ఉపయోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ అరుణ, మహిళా పోలీసు, ఏఎన్ఎంలు, అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు, ఆశాలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఉన్నారు.

## భీమేశ్వర స్వామి ఆలయాన్ని పునఃప్రారంభించడం ఎన్నో జన్మల పుణ్య ఫలం


**– కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**





**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** ద్రాక్షారామం భీమేశ్వర స్వామి ఆలయాన్ని పునఃప్రారంభించడం ఎంతో అదృష్టంగా, ఎన్నోజన్మల పుణ్య ఫలంగా భావిస్తున్నానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ద్రాక్షారామం భీమేశ్వర స్వామి ఆలయాన్ని మంత్రి చేతుల మీదుగా నీళ్లతో మాత్రమే అభిషేకాలు పునఃప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి కుటుంబ సభ్యులకు వేద పండితుల పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయమునందు మంత్రోచ్ఛరణల నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఏప్రిల్ 24వ తేదీన ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ వారు శివలింగం పాడైన సందర్భంగా మహా సంప్రోక్షణ చేయాలని ఆదేశించి ఉన్నారన్నారు. సుమారు మూడు మాసాల ఏడు రోజులు అనం తరం ఆర్కియాలజీ విభాగం వారి ఆదేశాల ప్రకారం నీళ్లతో మాత్రమే దేవస్థానం వారు అభిషేకాలు నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిఉన్నారని ఆమేరకు జీర్ణోద్ధరణ పనులను పూర్తి చేసి అనంతరం దేవాలయానికి మహా సంప్రోక్షణ హెూమం కార్యక్రమాలు నిర్వహించి మంత్రి చేతుల మీదుగా బుధవారం 11.05 నిమిషాలకు నీళ్లతో అభిషేకాలు పునఃప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. మాణిక్యంబ వారి పూజా కార్యక్రమాలు యధావిధిగా కొనసాగుతాయని మంత్రి స్పష్టం చేశారు.ఇకనుంచి ఉదయం దేవస్థానం తరపున నీళ్లతో అభిషేకాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.ఆర్కియాలజీ విభాగం వారు ఆదేశాలకు భక్తులందరూ శిరసావహించి సహకరించాలనిఆయన కోరారు. ద్రాక్షారామం భీమేశ్వర స్వామిఆలయాన్ని పునఃప్రారంభం తనచేతుల మీదులుగా నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొవ్వూరు రూరల్ ఎస్సైగా కర్రి శ్రీహరి



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కొవ్వూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా కర్రీ శ్రీహరి బుధవారం బాధ్యతలు చేపట్టారు. దేవరపల్లి నుండి బదిలీపై రూరల్ ఎస్సైగా వచ్చినట్లు తెలిపారు.గతంలో ఇరగవరం, జంగారెడ్డిగూడెం, పోలవరం, భీమడోలు, దేవరపల్లి పోలీస్ స్టేషన్లో పని చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

## విజయ్‌కృష్ణ కుటుంబానికి నామన ఫౌండేషన్ ఆర్థికసహాయం



**- ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేత**

**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** పి.గన్నవరం మండలంలోని ఊడిమూడి లంక గ్రామంలో ఇటీవల జరిగిన పడవ బోల్తా ప్రమాదంలో మృతి చెందిన చదలవాడ విజయ్ కృష్ణ కుటుంబ సభ్యులకు నామన ఫౌండేషన్ చైర్మన్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ నామన రాంబాబు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ మేరకు పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణతో కలిసి ఆయన విజయ్ కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా ఫౌండేషన్ తరపున రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఊడిమూడి గ్రామ సర్పంచ్ నూకపెయ్యి ప్రసన్నకుమార్, ఎంపీటీసీ ఆదిమూలం సూర్యనారాయణ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్క సునీల్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి వాసంశెట్టి కుమార్, తెదేపా మండల అధ్యక్షుడు తోలేటి సత్తిబాబు, స్థానిక నాయకులు ముచ్చర్ల సాయి సత్యనారాయణ, శేరు శ్రీను, నిమ్మకాయల శేషు, తదితరులు పాల్గొన్నారు.

## మామిడాల సూరిబాబుకు సత్కారం



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు పట్టణం పరిధిలో 436 జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలతో జనసైనికుడు మామిడాల సూరిబాబు నియోజకవర్గంలోనే ప్రథమ స్థానంలో నిలిచారని పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసు చేబ్రోలు పవన్ కళ్యాణ్ నివాసం వద్ద జన సైనికుడు మామిడాల సూరిబాబును సాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన కార్యకర్తలు, నాయకులు తలారి శ్రీనివాస్, బస్సా చిట్టిబాబు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

**యు.కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** ఎన్నో ఏళ్లుగా చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తూ చేనేత రంగం అభివృద్ధికి తోడ్పాటున అందిస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నూరు శాతం పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ పేర్కొన్నారు.జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఉప్పాడ కొత్తపల్లి సురక్ష కమ్యూనిటీ హాలులో జిల్లా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి చేనేత దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్.. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎస్.ఎన్. వర్మ, జనసేన ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్ ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. తొలుత చేనేత వస్త్రాల స్టాల్ ను జిల్లా కలెక్టర్, మాజీ ఎమ్మెల్యే ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి చేనేత రంగంలో ఉప్పాడ చేనేత వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా చేనేత రంగంపై ఆధారపడి చేనేత రంగం అభివృద్ధికి తోడ్పాటున అందిస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నూరు శాతం పరిష్కరించేందుకు కృషిచేయడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ సంఖ్యలో చేనేత రంగంపై ఆధారపడి అనేక మంది జీవనం






సాగిస్తున్నారన్నారు. కాకినాడ జిల్లాలో రైతులు పండిస్తున్న పట్టుకు సరైన ధర రాక రైతులకు నష్టం వాటిల్లుతుందన్నారు. క్షేత్రస్థాయిలో చేనేత కార్మికులనుఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన పెంపొందించుకోని పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎస్.ఎన్. వర్మ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీపై చేనేత కార్మికులు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సరికొత్త డిజైన్లపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో చేనేత కార్మికులకు ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ అభివృద్ధి ఫలాలు పూర్తి స్థాయిలో దక్కేందుకు ఇంటింటా సర్వే నిర్వహించి, గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. కొత్తగా చేనేత సహకార సంఘల ఏర్పాటుపైఅధికారులుప్రత్యేకదృష్టి పెట్టాలని ఆయనసూచించారు. మర్రెడ్డి శ్రీనివాస.మాట్లడుతూ చేనేత రంగాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

ఇందుకు చేనేత ఉత్పత్తులు,వస్త్రాలను వినియోగించడం జీవితంలో భాగం చేసుకోవాలని ఆయన తెలిపారు.కార్యక్రమంలో జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కే.పెద్దిరాజు,చేనేతఅభివృద్ధి అధికారులు, చేనేతసహాకర సంఘాలు నాయకూలు, సభ్యులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చేనేత దినోత్సవం



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** మానవుల మానాన్ని మర్యాదను కాపాడుకునేందుకు ధరించే వస్త్రాలను రూపొందించిన చేనేత పరిశ్రమను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డిసునీతసూచించారు. బుధవారం ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి సునీత చేనేత పరిశ్రమ యొక్క ఆవశ్యకత మరియు వారు పడే కష్టాలు గూర్చి విద్యార్థులకు వివరించారు.

భారతదేశ చేనేత పరిశ్రమకు గొప్ప పరివడిల్లిన దేశమని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థుల మధ్య చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలనే అంశంపై వ్యాసరేసిన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ మరియు తృతీయ బహుమతులు అందజేశారు.అలాగే పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అత్యుత్తమమైన పోస్టర్ తయారు చేసిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి చెన్నారావు,ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ ప్రయోగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు వెంకటేశ్వరరావు, సురేషు, రామారావు,శ్రీలక్ష్మి మదీనా,వీరభద్రరావు, శివప్రసాద్ బంగారు రాజు, మేరీ, సతీష్ మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇన్చార్జ్ ఈఓ బాధ్యతల స్వీకరణ



**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామి దేవస్థానం ఈవోగా పని చేయాలని ఆ శాఖలో పనిచేసే అధికారులందరూ కోరుకుంటారు. అలాంటి అరుదైన అవకాశం అక్కడ డిప్యూటీ ఈవోగా పనిచేస్తున్న డిప్యూటీ కమిషనర్‌కు దక్కింది. ప్రస్తుత అన్నవరం ఈవో రామచంద్ర మోహన్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. ఈ నేపథ్యంలో ఇన్చార్జి ఈవోగా ఆలయ డిప్యూటీ కమిషనర్, డిప్యూటి ఈఓ దారపురెడ్డి లక్ష్మీవెంకట రమేష్‌బాబును నియమిస్తూ కమిషనర్ శ్రీరాము సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో బుధవారం మధ్యాహ్నం రమేష్ బాబు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన ఇదే దేవస్థానంలో అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేశారు. పదోన్నతిపై డిప్యూటీ కమిషనర్ హోదాలో డిప్యూటీ ఈఓ గా ఇక్కడే పనిచేస్తున్నారు. ఇంచార్జి ఈఓ గా పూర్తి అదనపు బాధ్యతలతో బుధవారం నుంచి వ్యవహరిస్తున్నారు. అన్నవరం దేవస్థానంపై ఆయనకు పూర్తి పట్టుంది. గతంలో ఆయన కాకినాడ డిప్యూటీ కమిషనర్ గా సుదీర్ఘకాలం పనిచేశారు. దేవాదాయ శాఖ చట్టాల గురించి, ఆగమ శాస్త్రాల గురించి పూర్తి అవగాహన కలిగి ఉన్నారు. రమేష్ బాబును అన్నవరం ఈఓ గా నియమించడం పట్ల దేవాదాయశాఖ అధికారులు హర్షం వ్యక్తం చేశారు. అన్నవరం అసిస్టెంట్ కమిషనర్, తలుపులమ్మ లోవ దేవస్థానం డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు విశ్వనాథరాజు, కార్యనిర్వహణాధికారులు మాచిరాజు లక్ష్మీనారాయణ, బిక్కిన వీరవెంకటరాయ చౌదరి, వడ్డాది సత్తిబాబు, ఎం.మురళి వీరభద్రరావు, జోగా సత్యనారాయణ, కే.తిరుమల రవితేజ, దేవస్థానం సూపరిండెంట్లు, సిబ్బంది, అర్చకులు, వ్రత పురోహితులు హర్షం వ్యక్తం చేశారు. నిజాయితీగల అధికారికి మంచి గుర్తింపు వచ్చిందని వారు ఆయనను అభినందించారు.

## టుటౌన్ కొత్తపేట ప్లైఓవర్ల వద్ద క్రాస్ కల్వర్టులు పునఃనిర్మించాలి

**- ముంపు మురుగు జలాల విముక్తికి సమీక్ష చేపట్టాలి**
**- పౌర సంక్షేమ సంఘం**





**కాకినాడ, మేజర్‌న్యూస్ :** టుటౌన్ జంక్షన్ వద్ద ప్లై ఓవర్ బ్రిడ్జి జంక్షన్‌లో ఆర్&బి క్రాస్ కల్వర్టు పునఃనిర్మాణం చేపడితే నూకాలమ్మ గుడి వీధి మురుగు ముంపు జలాలతో దిగ్బంధనం అయ్యే దుస్థితికి విముక్తి కలుగుతుందని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. అదే రీతిగా కొత్తపేట మార్కెట్‌వద్దప్లై ఓవర్‌బ్రిడ్జిజంక్షన్‌లో సూర్యారావు పేట మసీదు కల్వర్టు నుండి బ్రిడ్జి దిగువగా రోడ్ సెంటర్ లో కవర్ స్లాబ్ కల్వర్టు నిర్మాణం చేపట్టి రేచర్ల పేట రైల్వే డ్రైన్ కి కలపడం వలన మోకాలి లోతు మురుగు జలాల దిగ్బంధనం ఉండదన్నారు. కాకినాడ నగర పాలక సంస్థ తాత్కాలిక చర్యలు మినహా శాశ్వత సౌకర్యాల కల్పన చేయడం లేదన్నారు.

అవసరం లేకుండా పలు వీధుల్లో సిసి రోడ్లు ఎత్తు చేయడం వలన ప్రధాన రహదారులు డ్రైన్ వ్యర్థాల మురుగు జలాలతో కొట్టుమిట్టాడుతున్న దుస్థితి ఎక్కువయ్యిందన్నారు. ముంపు విముక్తి కోసం ఆర్ & బి పోర్టు నీటి పారుదలశాఖ పిడబ్ల్యూడి ఏలేరు డ్రైనేజీ శాఖ రైల్వే రెవిన్యూ కార్పోరేషన్ అధికారుల సమీక్ష జరపాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు డిమాండ్ చేశారు.

## 'వృక్షో రక్షతి రక్షితః'లో భాగంగా 150 ఏళ్లకు పైగా వయస్సు ఉన్న వృక్షానికి పునరుజ్జీవ చర్యలు



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్ వారు 'వృక్షో రక్షతి రక్షితః' కార్యక్రమం కుమార దేవం లొని 150 ఏళ్ల పైగా వయస్సు ఉన్న వృక్షాన్ని పునరుజ్జీవం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు.బుధవారం కుమార దేవరం గ్రామంలోకలెక్టర్ రోటరీ క్లబ్ ప్రతినిధులతో కలిసి వృక్షన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 'వృక్షో రక్షతి రక్షితః' కార్యక్రమం" లో పురాతన వృక్ష సంపదను పునర్జీవనం తీసుకొచ్చేలాగా చేస్తున్న కృషి వృక్షాలు యొక్క ఆవశ్యతను తెలియ చేస్తోందని అన్నారు. పడిపోయిన , తొలగించిన వృక్షాలను సంరక్షించి తిరిగి యధావిధిగా వాటినీ నాటడం, సంరక్షించి వృక్ష సంపద కు నష్టం వాటిల్లకుండా రోటరీ క్లబ్, సభ్యులు చేపడుతున్న చర్యలు అభినందనీయం, స్పూర్తి నిచ్చే కార్యక్రమం అన్నారు. గతంలో రెండు మొక్కలను కలెక్టరేట్ లో ఒక మొక్కను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసి సంరక్షించినట్లు తెలిపారు.సినిమా చెట్టుగా 150 ఏళ్ల వయస్సు కలిగిన వృక్షం పడిపోవడం తో తిరిగి అక్కడే పునరుజ్జీవనం కోసం రోటరీ క్లబ్ ఐకాన్స్ కృషిని అభినందిస్తూ ఇంకా భవిష్యత్తులో ఎన్నో ఇటువంటి కార్యక్రమాలు చేయాలని వాటికి తమ పూర్తి సహకారం అందిస్తానని కలెక్టర్ పి. ప్రశాంతి హామీ ఇవ్వడం జరిగింది. భవిష్యత్తు లో ఈ ప్రాంతం పర్యటన కేంద్రంగా అభివృద్ధి చేసే దిశలో చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని పర్యాటకబారంగా మరింత అభివృద్ధి చేసే దిశగా ఆలోచన చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఆర్ టి ఎన్. తీగెల రాజా మాట్లాడుతూ వృక్ష సంపదను భావితరాలకు అందించే క్రమంలో భవిష్యత్తులో కనీసం నెలకు రెండు చెట్లను తీసుకువచ్చి ఏదైనా ఒక సురక్షిత ప్రాంతంలో పాతడానికి ప్రణాళికలు వేస్తున్నామని , అందుకు అయ్యే ఖర్చును రొటీరియన్సే ఒక్కొక్కళ్ళు ఒక చెట్టు కి అగు ఖర్చుని అందిస్తున్నారని బయటివారు కూడా వచ్చి ఆర్థిక తోర్పాట్లు ఇచ్చినట్లయితే వారి సంస్థల పేర్లు కానీ వారి పెద్దలు పేర్లు గాని ఆ చెట్టు వద్ద గ్రానైట్ పలకపై చెక్కించబడునని ఇది శాశ్వతంగా నిలిచిపోయి ఉండనని తెలిపినారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, జిల్లా అటవీ అధికారి బి. నాగరాజు, ప్రెసిడెంట్ ఆర్ టి ఎన్ తీగెల రాజా, సెక్రెటరీ ఆర్ టి ఎన్ .అను కుమార్ , జాయింట్ సెక్రెటరీ ఆర్ టి ఎన్లై.న్ క్లబ్ డైరెక్టర్‌లు రొటీరియన్స్, తదితరులు పాల్గొనడం జరిగిందన్నారు.

# నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**- మంత్రిని కలిసిన ముంపు ప్రాంతాల నాయకులు**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపుకు గురవుతున్న గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని రాష్ట్ర మంత్రిని కలిసి దేవీపట్నం మండలం టీడీపీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఏపీ సచివాలయంలో పోలవరం సమస్యలపై మహిళా అండ్ శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ను దేవీపట్నం మండలం టిడిపి నాయకులు కలిసి ఈమేరకు వినతి పత్రాన్ని అందజేసారు. దేవీపట్నం మండలంలో ముంపుకు గురవుతున్న పోలవరం ప్రాజెక్టు 44 గ్రామాల నిర్వాసితులు పడుతున్న ఇబ్బందులపై రంపచోడవరం నియోజవర్గం మీడియా కోఆర్డినేటర్ కేశవరపు చంద్రకుమార్ (పండు) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా అండ్ శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కి పోలవరం ముంపు సమస్యలు దేవీపట్నం టిడిపి నాయకులు వివరించారు. గోకవరం గంగాలమ్మ గుడి వెనక నిర్మిస్తున్న దేవీపట్నం పునరావాస కాలనీ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, దేవీపట్నం పునరావాస కాలనీలో వివాదంలో ఉన్న 9 ఎకరాల ఇళ్ల స్థలాన్ని కాంట్రాక్టర్ కు అప్పగించి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని, గ్రామాలను ఖాళీ చేసే సమయానికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అర్హులుగా గుర్తించాలని, పెండింగ్ లో ఉన్న ముంపు గ్రామాల ఇళ్లకు నష్టపరిహారం కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న వారి పునరావాస ప్యాకేజీ సొమ్ములు వెంటనే వారి ఖాతాలో జమ చేయాలని, 2019 నుండి అద్దె ఇళ్లలో ఉంటున్న నిర్వాసితులకు అద్దెలు చెల్లించాలని, గిరిజన, గిరిజనేతర, నిర్వాసిత రైతులకు ఇవ్వవలసిన భూమి నష్టపరిహారం ఇవ్వాలని, దేవీపట్నం మండలంలో పెండింగ్‌లో పెట్టిన దరఖాస్తులను ఆమోదించి పునరావాస ప్యాకేజీ అమలు చేయాలని, కృష్ణునిపాలెం ఆర్అండ్ఆర్ కాలనీతో పాటు దేవీపట్నం, పూడిపల్లి, మంటూరు గ్రామాలకు స్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని కోరడం జరిగింది. ఆయా సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి సీఎం దృష్టిలో పెడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి చంటిబాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామకృష్ణ పాల్గొన్నారు.

## కన్నులపండుగగా ఖండవల్లి మహాగణపతి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మహాగణపతి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఆగస్టు 6 వ తేదీ మంగళవారం ప్రారంభమై ఆగస్టు 10వ తేదీ ఆదివారం జరిగే మహా అన్నదాన కార్యక్రమంతో ముగుస్తాయి అని ఉత్సవ కమిటీ నిర్వాహకులు మేజర్ న్యూస్ కు తెలియజేశారు. ఆలయ నిర్మాణ దాతలు భూపతి రాజు వెంకట సత్యనారాయణ రాజు– శ్రీమతి హిమబిందు, భూపతి రాజు శ్రీ రామరాజు– శ్రీమతి సత్య మాధవి దంపతులచే రుత్వికులు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆగస్టు 6 వ తేదీ మంగళవారం ప్రారంభమైన ఉత్సవాలు పూజ్యం గణేష్ శివాచార్య ఆధ్వర్యంలో బాదంపూడి మణికంఠ శర్మ బ్రహ్మత్వంలో ఆగమ పండితులతో శైవాగమన విధానంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఉదయం యాగశాల ప్రదక్షిణ, భూత బలి, గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యారాదన, ప్రార్థన దీక్షాధారణ, అఖండ దీప ప్రజ్వలన, త్రిశూలపూజ, ప్రధాన కలశ స్థాపన వంటివి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అంకురారోహణ, అగ్ని ప్రతిష్టాపన, నవావరణ మంత్ర హెూమాలు, ద్వజారోహణ, సూర్నికి పఠన, నవకలార్చన, బలిహరణ వంటి కార్యక్రమాలు జరిగాయి. అనంతరం నీరాజనం మంత్రపుష్పం ఆశీర్వచనం వంటి కార్యక్రమాలు జరిగాయి. ఆగస్టు 7వ తేదీ బుధవారం ఉదయం గణపతిపూజాది గవ్యాంత మార్జనలు, వాస్తు పూజ, వాస్తుహెూమం,వాస్తు బలి, పర్యజ్ఞీకరణం, లక్ష గోదారణ మూలమంత్రజపాలు, సారాబలిహరణ చేయగా సాయంత్రం ఉదకశాంతి, జలాధివాసము, జలాది వాసాంగ హెూమములు, మూలమంత్ర హెూమంలో సారా బలిహరణ, నీరాజనం, మంత్రపుష్పాలు, ఆశీర్వచనలు, తీర్థప్రసాద వితరణతో బుధవారం కార్యక్రమాలు పూర్తయ్యాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఖండవల్లి గ్రామం తో పాటు ఆలయ ప్రాంగణమంతా మంగళ వాద్యాలుతో మారుమోగుతోంది అని విచ్చేసిన భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఖండవల్లి గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి ఈ మహాగణపతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

## రాజమహేంద్రవరం వైద్య కళాశాలను సందర్శించి సమస్యలను తెలుసుకుంటున్న సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాజమహేంద్రవరంలోని వైద్య కళాశాలను సందర్శించి వైద్య విద్యార్థులు అధ్యాపకుల సమస్యలను తెలుసుకోవడం జరిగిందని, పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మల్లికార్జున్ నగర్‌లో గల వైద్య కళాశాలను శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు స్థానిక నాయకులు, కళాశాల ప్రిన్సిపల్‌తో కలిసిసందర్శించివిద్యార్థులకుఅధ్యాపకులకు అందుతున్న మౌలిక సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమహేంద్ర వరంలోని బోధనా వైద్య కళాశాలలో 652 పోస్టులలో 338 భర్తీ అయ్యాయన్నారు. విద్యార్థులకు మౌలిక వసతులు అయినటువంటి ల్యాబ్స్, మెడికల్ ఎక్విప్మెంట్,బుక్స్, ప్రాక్టికల్ రూమ్స్, టెక్నికల్ స్టాఫ్, ఫ్యాకల్టీ, వైద్య కళాశాల శాశ్వత భవనాలు నిర్మాణంలో ఇబ్బంది, కళాశాలలో ఉన్నటువంటి బస్సులకు సరిపడా డ్రైవర్ లేకపోవడం ఒక ఇబ్బందిగా మారిందన్నారు. అల్లు రామలింగయ్య మెడికల్ కాలేజ్‌లో రాజమహేంద్రవరంలో పీజీ సీట్లు 23, గుడివాడలో 23 సీట్లు, కడప 7 సీట్లు, హెూమియోపతి కాలేజీలో ఉన్నాయని వీటిని భర్తీ చేసే క్రమంలో హెూమియోపతి ప్రిన్సిపల్ గారితో మాట్లాడి ఎంపీ పురందేశ్వరి సహాయంతో కేంద్రమంత్రితో మాట్లాడి ఆ సీట్లను భర్తీ భర్తీ చేయడం జరిగిందన్నారు. ఈ పోస్టులను అండర్ టేకింగ్ చేసినచో ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి 53 మెడికల్ సీట్లుకు పర్మిషన్ ఇస్తామని తెలియజేశారు. అలాగే కాంట్రాక్టర్ల వల్ల కూడా ప్రభుత్వ కళాశాలలో నిర్మాణంలో జాప్యం జరుగుతున్న ఈ విషయాలన్నిటినీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి, కె. నవీన్ కుమార్, ప్రిన్సిపల్, కె. సౌభాగ్య లక్ష్మి,,ఈ.ఈ,కె.చంద్రమౌళి, డి.ఈ, ఎస్. కృష్ణారావు, ఎన్. ఎల్. కాంతారావు, కె. జానకి, ఎన్డీఏ కూటమి నాయకులు హాజరైనారు.

## వైసీపీకి వాసంశెట్టి రాజీనామా



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం ఇంద్ర పాలెం గ్రామానికి చెందిన బీసీ ప్రజా సంక్షేమ సంఘం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు వాసంశెట్టి రాజేశ్వరరావు వైసీపీకి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షుడు కురసాల కన్నబాబుకి పంపినట్లు రాజేశ్వరరావు ఇంద్రపాలెంలోని తన బీసీ ప్రజా సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరులకు వెల్లడించారు.

ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ తాను గత 15 ఏళు ్లగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. తన సేవలను తెలుసుకున్న వైసీపీ వాళ్లు పార్టీలో చేరితే నీకు మరింత బలం చేకూరుతుందని, పార్టీలో సముచిత స్థానం కలిగిస్తామని చెప్పడంతో తాను వైసీపీలోకి ఎన్నికల ముందు మే నెలలో చేరానన్నారు. తర్వాత పార్టీ ఓడిపోవడంతోపాటు ప్రజలు తిరస్కరించడంతో తమ బీసీ నాయకులు, సన్నిహితులు వైసీపీ పార్టీకి రాజీనామా చేసి తిరిగి బీసీ సంఘాలను బలోపేతం చేసి మరిన్ని సేవలందించాలని తన వద్ద ప్రస్తావించారన్నారు. అందువల్ల బీసీ ప్రజాసంక్షేమం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ తన వద్దకు సహాయ నిమిత్తం వచ్చినవారికి సేవ చేయాలని నిర్ణయించుకోవడంతో తాను వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు రాజేశ్వరరావు చెప్పారు.


## "రత్నగిరీశా సత్యదేవా" పుస్తకావిష్కరణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రముఖ కవి ర్యాలి ప్రసాద్ అన్నవరం సత్యదేవునిపై రచించిన "రత్నగిరీశా సత్యదేవా" వచన శతక పుస్తకాన్ని ఆదిత్య విశ్వవిద్యాలయ ఉపకులపతి,ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డా.నల్లమిల్లి శేషారెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నవరం పర్వత శ్రేణుల మీద నూట ముప్పై ఏళ్ల క్రితం వెలసిన సత్యనారాయణ స్వామి మహిమాన్వితుడని, రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో ఒకటిగా అలరారుతున్న ఈ ఆలయ మూలవిరాట్టును గురించి ర్యాలి ప్రసాద్ రచించిన ఈ వచన శతకం భక్తి భావంతో నిండినదని పేర్కొన్నారు. కవి ర్యాలి ప్రసాద్ మాట్లాడుతూ వచనముల ప్రక్రియ ద్వారా రచించిన ఈ శతకం సామాన్య పాఠకులు కూడా చదువుకోవచ్చని అన్నారు.నల్లమిల్లి శేషారెడ్డికి టి.వి 5 ఛానల్ వారు వివిధ రంగాల్లో సేవలందించిన వారికిచ్చే ప్రతిష్ఠాత్మక "బిజినెస్ లీడర్ 2024 - అవార్డు" ప్రకటించిన సందర్భంగా ఆయనను సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వడిశెట్టి భాస్కరరెడ్డి, కర్రి వెంకటేష్, కృష్ణమోహన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మల్లేశ్వరం గ్రామంలో విజయ సత్యదేవ రైస్ మిల్లులో తనిఖీలు

**- తనిఖీ చేసిన జిల్లా సివిల్ సప్లై అధికారి**



**పెరవలి, మేజర్ న్యూస్ :** మల్లేశ్వరం గ్రామంలోని విజయ సత్యదేవ ట్రేడర్స్ రైస్ మిల్లును ఆగస్టు 7వ తేదీ బుధవారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి విజయభాస్కర్ తనిఖీ చేశారు. సకాలంలో క్లస్టర్ బిల్డింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీలో వెనకబడి ఉండటంతో సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఆగస్టు 10వ తేదీ నాటికి సీఎంఆర్ టార్గెట్ పూర్తి చేయాలని రైస్ మిల్లు యాజమాన్యాన్ని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండల సివిల్ సప్లై డిటి సుధీర్ రెడ్డి, మల్లేశ్వరం వీఆర్వో పాలపర్తి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి తీర్చేందుకు సిద్ధమవుతున్న 'అన్నా క్యాంటిన్'



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న అన్నా క్యాంటిన్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి అన్నా క్యాంటిన్లో మౌళిక సదుపాయాలను, పనుల ప్రగతిని పరిశీలించడం జరిగింది. ఆమె తెలుపుతూ మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే చినరాజప్పల ఆదేశాల మేరకు ఈ నెల ఆగస్టు 15వ తేదిన అన్నా క్యాంటిన్లు ప్రారంభించి, ప్రజలకు అందుబాటులో తీసుకురావడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## కొత్తపల్లి అగ్రహారం అంగన్వాడీ సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు

**– ముఖ్యఅతిథిగా సర్పంచ్ బందారు వెంకటరమణ**



**పెరవలి, మేజర్ న్యూస్ :** కొత్తపల్లి అగ్రహారం గ్రామంలో స్థానిక అంగన్వాడీ కేంద్రంలో ఆగస్టు 7 వ తేదీ బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ బందారు వెంకటరమణ మాట్లాడుతూ తల్లిపాలు చాలా బలవర్ధకమైనవి ఈ పాలు తీసుకోవడం వలన వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందని అలాగే తల్లికి బిడ్డకు అవినాభావ సంబంధం ఏర్పడుతుందని అన్నారు. అంతేకాకుండా అనేక రకాలైన రోగాలు నుంచి రక్షిస్తుందని చెప్పారు పోత పాలు తాగిన పిల్లల్లో కంటే తల్లిపాలు తాగిన పిల్లల్లో ఐక్యూ లెవెల్స్ ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు కే వెంకటనరసమ్మ ,వి విజయలక్ష్మి, ఎమ్ ఎల్ హెచ్ పి నల్లి రాణి, ఆశవర్కర్ కేవిల్ సుశీల, పాల జ్యోతి పివి రమణగర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

# చేనేత ఉత్పత్తులు మార్కెట్లోని వినియోగదారులను
# ఆకర్షించే విధంగా ఉంటే మంచి ఫలితాలు సాధ్యమవుతాయి

**– ఎప్పటికప్పుడు కొత్త డిజైన్స్ కలర్స్తో అప్డేట్ ఎంతో అవసరం.. ఆన్లైన్లో అమ్మకాలు జరపాలి**
**– కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే ఆర్ఎంఎస్ఎస్ మరియు ముద్ర లోన్లను సద్వినియోగం చేసుకోవాలి**
**– జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**



**అనపర్తి, మేజర్న్యూస్:** చేనేత రంగంలో ఉన్న అపార అనుభవంతో మనం తయారు చేసేఉత్పత్తులుమార్కెట్లోని ప్రజలను ఆకర్షించే విధంగా ఉంటే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు."జాతీయ చేనేత దినోత్సవం"సందర్భంగా బుధవారం అనపర్తి మండలం పులగుర్త గ్రామంలోని చేనేత పారిశ్రామిక ఉత్పత్తి కేంద్రంలో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతిమాట్లాడుతూచేనేతరంగంలోమనకున్న అపార అనుభవంతో మార్కెట్లోని వినియోగదారులమనవైపు ఆకర్షించేలా అప్డేట్ అవ్వాలన్నారు. గత కొంతకాలంగా మనం చేస్తున్న డిజైన్స్ కాకుండా అందుకు భిన్నంగా మెటీరియల్,డిజైన్, కలర్స్ విషయంలో చాలా పోటీతత్వం అవసరమన్నారు.నేషనల్ హ్యాండ్లూమ్ కార్పొరేషన్, నేషనల్ హ్యాండ్లూమ్స్ ఆఫ్డిజైనర్ద్వారా కొత్తకొత్త డిజైన్స్ నేర్చుకోవా లన్నారు. మనం ఎక్కడ ఉన్న మనం తయారు చేసే ఉత్పత్తులకు మంచి పేరు ఉంటే వినియోగదారులందరూ మన వైపే ఆకర్షితులవు తారన్నారు. పులగుర్తలో తయారుచేసే చేనేత ఉత్పత్తులను ఆన్లైన్లో పొందు పరచడంతో మంచి గుర్తింపు లభించి వినియోగదారుల విక్రయాలు పెరుగుతాయన్నారు. చేనేత ఉత్పత్తులు వినియోగం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ ఉండవన్నారు.అవిధంగామనల్నిమనంప్రమోట్ చేసుకో వాలని కలెక్టర్ తెలిపారు.కాలానికి అనుగుణంగా కొత్త డిజైన్స్ రూప కల్పన చేసుకుని అభివృద్ధి చెందాలని చేనేత కార్మికులకు సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే ఆర్ ఎం ఎస్ ఎస్ మరియు ముద్ర లోన్లను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వివర్స్ కి సూచించారు. స్థానిక శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని చేనేత సొసైటీలను ప్రోత్సహించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. పులగుర్త, పందలపాక, పసలపూడి ఎస్టి రాజవరం, పెదపూడి సొసైటీలతో తాను ప్రత్యేకమైన అనుబంధను ఏర్పాటు చేసుకొని సొసైటీల అభివృద్ధికి ముందు కెళుతున్నామన్నారు. 2015లో పులగుర్త సొసైటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అప్పటినుండి ఇప్పటివరకు చేనేత కార్మికులు ఉపాధి పొందుతున్నార న్నారు. పెదపూడి సొసైటీ అభివృద్ధికి భవన నిర్మాణానికి కృషి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న అన్ని సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. జాతీయోద్యమంలో మహాత్మా గాంధీ విదేశీ వస్త్రాల బహిష్కరణ స్వదేశీ వస్త్రాలకు ప్రోత్సాహాన్ని అందించే విధంగా పిలుపునివ్వడం జరిగిందన్నారు. పులగుర్త చేనేత సహకార సంఘం అభివృద్ధికి చెందినటువంటి వీవర్స్ కి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే పథకాలను వివర్స్ కి అందే విధంగా ప్రయత్నిస్తానని శాసన సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా పులగుర్త సొసైటీ కార్యదర్శి దంతం శెట్టి వీర వెంకట సత్యనారాయణతో పాటు పదిమంది చేనేత కార్మికులను జిల్లా కలెక్టర్, శాసనసభ్యులకి చేనేత జౌళి అధికారులు మెమెంటో అందించి సత్కరించారు.తొలుత పులుగుర్త చేనేత సహకార సంఘ పరిధిలో చేనేత సేవా కేంద్రం విజయవాడ వారి ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగినటువంటి జాతీయ చేనేత దినోత్సవంను ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ బి.ధనుంజయరావు, చేనేత సేవ కేంద్రంకి చెందిన అలోక్రంజన్,డెవలప్మెంట్ ఆఫీసర్ జికృష్ణభాస్కర్, బి.తవిటి నాయుడు, కే.గంగరాజు, సొసైటీ సెక్రటరీ డి.వీరవెంకట సత్యనారాయణ, రాజు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా అశోక్ బాధ్యతలు స్వీకరణ



**ఆలమూరు,మేజర్న్యూస్:** ఆలమూరు పోలీసు స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్గా ఎం.అశోక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తావ ఎన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ శ్రీను నాయక్ అనపర్తి పోలీసుస్టేషన్ కు సాధారణ బదిలీపై వెళ్ళారు.

## కానూరు సెక్టార్ పరిధిలో తల్లిపాల వారోత్సవాలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో కానూరు సెక్టర్ పరిధిలో కోడ్ 48 అంగన్వాడి సెంటర్లో ఆగస్టు 7 వ తేదీ బుధవారం తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. దీనికి ముఖ్యఅతిథిలు గా కానూరు సర్పంచ్ భావన మధుపూర్ణ చందు, సూపర్వైజర్ బాలసరస్వతిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మధుపూర్ణచందు మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను తల్లిపాలకు ఉండే వ్యాధి నిరోధక శక్తిని గురించి విచ్చేసిన గర్భిణీలకు బాలింతలకు తెలియజేశారు. ముర్రిపాలు వ్యాధి నిరోధక టీకాగా పనిచేస్తాయని మురిపాలు తప్పనిసరిగా బిడ్డకు ఇవ్వాలని ఆయన కోరారు. సూపర్వైజర్ బాగా సరస్వతి మాట్లాడుతూ గర్భిణిగా ఉన్నప్పుడే తగిన పౌష్టికాహారం ఏ విధంగా తీసుకోవాలో వివరించారు. తల్లిపాలు ఇవ్వటం వల్ల తల్లికి బిడ్డకు కూడా ఆరోగ్యంగా ఉంటుందని తల్లిపాలు తాగే బిడ్డ ఆరోగ్యం ఉంటాడని అన్నారు. ఏఎన్ఎం ప్రశాంతి మాట్లాడుతూ తల్లిపాలు క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా కాపాడతాయని ఆరు నెలల్లో పూర్తిగా తల్లిపాలు పట్టాలని దానివలన బిడ్డ వ్యాధుల బారిన పడకుండా ఉంటాడని ఆరు నెలల తర్వాత పౌష్టికాహారం తో పాటు రెండు సంవత్సరాలు పూర్తిగా తల్లిపాలు ఇవ్వాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కానూరు గ్రామ సర్పంచ్ భావన మధుపూర్ణ చందు, ఎంపీటీసీ భర్త కోలా సీతయ్య నాయుడు, ఎంపీటీసీ ముత్తాల ఉషారాణి, 12వ వార్డు మెంబర్ మాతంగి మాధవి, 11వ వార్డు మెంబర్ వీరమల్లు భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం ఎం ప్రశాంతి, ఆశా కార్యకర్తలు కానూరు సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు కె జయ లక్ష్మీనారాయణ, నాగలక్ష్మి, నాగవేణి లతోపాటు కానూరు సెక్టార్ లోని ఇతర అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, బాలింతలు పాల్గొన్నారు.

## ఎస్ఎంసిఎన్నికలు సక్రమంగా నిర్వహించాలి

**– ఎంఈఓ సత్యనారాయణ దొర**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు గురువారం మండలంలోని అన్ని పాఠశాలలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు సక్రమంగా నిర్వహించాలని ఎంఈఓ సత్యనారా యణ దొర అన్నారు.ఈ మేరకు విద్యార్థులు తల్లిదండ్రులకు అవగా హన కల్పించి ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎన్నికలు పారదర్శ కంగా జరిగేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు తప్ప ఇతరులను ఎన్నికలు నిర్వహించే చోటుకు అనుమతించడం జరగదని ఎంఈఓ సత్యనారాయణ దొర తెలిపారు.

## పెద్దాపురం సిఐగా టి.క్రాంతి కుమార్ బాధ్యతలు స్వీకరణ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం సిఐగా టి.క్రాంతి కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన సాధారణ బదిలీలలో భాగంగా ఏలూరు జిల్లా నుండి పెద్దాపురం సిఐగా రావడం జరిగింది. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ క్రాంతి కుమార్ పెద్దాపురం డిఎస్పి కె.లతాకుమారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సిఐ క్రాంతికుమార్ను ఎస్సై మౌనిక, ఎఎస్సై వెం కటరమణ, భావన్నారాయణ,వరప్రసాద్, పలువురు స్టేషన్ సిబ్బంది, మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించినవారిరలో ఉన్నారు.

## గృహ నిర్మాణ లబ్దిదారులకు అవగాహన కల్పించాలి

**– కమీషనర్ పద్మావతి, ఇఇ కె.వి.ఆర్.గుప్తా**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘంలో నూతనంగా నిర్మిస్తున్న గృహ నిర్మాణదారులకు బి.ఎల్.సి. హౌసింగ్ ప్రాజెక్ట్ ఆప్షన్ 1లో బేస్మెంట్ లెవెల్ పూర్తి అయిన వాటికి, జియో ట్యాగింగ్ పూర్తి చేయించాలని ఆర్పిలకు, వెల్ఫేర్ సెక్రటరీలకు, మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి, హౌసింగ్ ఇఇ కె.వి.ఆర్.గుప్తా తెలిపారు. బుధవారం పెద్దాపురం పురపాలక సంఘం మెప్మా కార్యాలయంలో మెప్మా సిఎంఎం భ్రమరాంబ, హౌసింగ్ ఏఇ చదలవాడ సుబ్రహ్మణ్యేశ్వరరావుల ఆధ్వర్యంలో వార్డు వెల్ఫేర్ సెక్రటరీలకు, ఆర్పిలకు, గృహ నిర్మాణా లపై లబ్దిదారులకు అవగాహన కల్పించడంపై సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కమీషనర్, ఇఇలు మాట్లాడుతూ ఆక్టోబర్ 30 నాటికి గృహ నిర్మాణాలు పూర్తి చేసే విధంగా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని, మార్చి 30, 2025 నాటికి గృహాలు పూర్తి చేసే విధంగా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఓలు శ్రీదేవి, ఉమా పార్వతి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రసాద్, వెల్ఫేర్ సెక్రటరీలు, మెప్మా టిఎల్ఎఫ్, ఎస్ఎల్ఎఫ్ ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీరు, పారిశుద్యం,
## వీధి దీపాలు సేవలకు టోల్ ఫ్రీ నెంబర్



**పెద్దాపురం,మేజర్న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘంలో మున్సి పల్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజల సౌకర్యార్థం పారిశుద్య నిర్వహణ, నీటి సరఫరా మరియు వీధి దీపాల నిర్వహ ణకు సంబంధించి పౌర సేవలు అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 08852-242100కు ఫోన్చేసి ఫిర్యాదు చేయవచ్చునని మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఒక ప్రకటనలో భాగంగా తెలిపారు.

## గోదావరి పుష్కరాలు 2027 ఏర్పాట్లపై ముందస్తు కార్యాచరణ




**– జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాబోయే 2027 పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారని, అందుకు అనుగుణంగా ముందస్తు కార్యాచరణతో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఇప్పటి నుంచే ఏర్పాట్ల కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళిక నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు
. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గోదావరి పుష్కర ఏర్పాట్లపై ముందస్తు కార్యాచరణలో భాగంగా ట్రాఫిక్ , రైల్వే , బస్సు ప్రయాణికులు, పుష్కర్ ఘాట్స్ అభివృద్ధి తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భం కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ పుష్కర ఘాట్స్ కు వచ్చే సాధారణ భక్తులకు, వీఐపీలకు ఘాట్ లకు వొచ్చే ట్రాఫిక్ నియంత్రించే విధంగా వేర్వేరు మార్గాలను కేటాయించాలన్నారు. రైలు ప్రయాణం ద్వారా గోదావరి పుష్కర యాత్రకు వచ్చే భక్తుల తాకిడిని దృష్టిలో ఉంచుకొని, ముందుగానే అక్కడ పరిస్థితులను అవగాహన చేసుకొని, అవసరాన్ని బట్టి ధవలేశ్వరం వైపు నుంచే వచ్చే ట్రాఫిక్ ను నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆయా అధికారులు కమిటీలు సమన్వయంతో రద్దీ లేని పుష్కర ఘాట్స్ కు, రైలు ప్రయాణం, బస్సు ప్రయాణం ద్వారా వచ్చే వారిని తరలించే విధంగా కార్యాచరణను సిద్ధం చేసుకోవాలన్నారు. పుష్కర్ ఘాట్స్ వెళ్లే మార్గాలకు సంబంధించి రోడ్ రూట్ మ్యాప్స్ ను, ప్రస్తుతం ఉన్న రోడ్లకు అనుగుణంగా నూతన రోడ్స్ ఏర్పాటుపై ట్రాఫిక్ డైవర్షన్ పై ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. భక్తులు పుష్కర్ ఘాట్స్ కి వెళ్లే మార్గం బయటికి వచ్చే మార్గం ఆయా రూట్ మ్యాప్లో ద్వారా విడి విడిగా అందరికీ తెలిసే విధంగా సైన్ బోర్డులను ఏర్పాటు చెయ్యాలని ఎస్పీ డి. నరసింహ కిషోర్ పేర్కొన్నారు. భక్తుల రద్దీ ఎక్కువైనప్పుడు ఎటువంటి ఒత్తిడి లేకుండా భక్తులను బయటకు పంపించే విధంగా మ్యాప్లను రూపొందించాలన్నారు. సమావేశంలో ఎస్పీ డి.నరసింహ కిషోర్, మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గే, ట్రాఫిక్ డిఎస్పి ఎం వెంకటేశ్వర్లు, ఆర్ఎంసిఎస్ఈ జి పాండురంగారావు, ఆర్అండ్బి ఈఈ ఎస్వీబి రెడ్డి డిపిఓ ఎంరాంబాబు. ఏపీఎస్ఆర్టీసీ డిపిటిఓ ఎం షర్మిల అశోక్, డిటిఓ కేఎస్ఎంవి కృష్ణారావు, ఆర్డీవో రాజమండ్రి ఎఫ్ఎసి కేఎల్ శివ జ్యోతి, ఎస్సీ ఇరిగేషన్ జి శ్రీనివాసరావు, ఆర్ ఐ ఓ.. ఎన్ఎస్వీఎల్ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారం : ఎమ్మెల్యే

**– ఘనంగా ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు**



**అనపర్తి, మేజర్ న్యూస్ :** పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి గ్రామంలోని ఎన్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో బుధవారం నిర్వహించిన ప్రపంచ తల్లి పాల వారోత్సవాల్లో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టిన ప్రతి పసికందుకి తల్లి ముర్రుపాలే ఎంతో శ్రేష్టమన్నారు. తల్లి ముర్రు పాలే మొదటి టీకా గా పని చేస్తాయని ఈ ముర్రుపాలు బిడ్డ పుట్టిన గంట లోపే శిశువు కి పట్టడం ద్వారా శిశువు లకు రోగ నిరోధక శక్తిని పెరుగుతుందన్నారు. వైద్య అధికారులు మాట్లాడుతూ శిశువు పరిపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి తల్లి పాల ఆవశ్యకతను తెలుపుతూ పుట్టే బిడ్డలకు ఎలాంటి ప్రయోజనాలు చేకూరుస్తాయో తల్లులకు, ప్రజలకు తల్లి అవగాహన కల్పించాలని సూచించారు. బిడ్డకు తేలికగా జీర్ణం అయ్యే ఆహారం కేవలం తల్లి పాలు మాత్రమే అని, తద్వారా బిడ్డకు ఆస్తమా, చర్మ వ్యాధులు, అలర్జీ లాంటి రోగాల బారిన పడకుండా బిడ్డ సురక్షితంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే సామూహిక సీమంతాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు, ఏ.ఎన్. ఎం లు, ఆశ వర్కర్లు, ఆయాలు, ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైస్సార్సీపీకి పెండెం దొరబాబు రాజీనామా



**– నియోజకవర్గ అభివృద్ధి కొరకు కూటమిలో చేరుతా**
**– జగన్తో ఎటువంటి విభేదాలు లేవు**
**– కార్యకర్తల అభీష్టం మేరకే వైస్సార్సీపీ రాజీనామా చేస్తున్నా**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. తన నివాసంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో పెండెం దొరబాబు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంలో పార్టీల నుంచి తనకు ఆహ్వానం ఉందని, నియోజకవర్గ అభివృద్ధి కొరకు కూటమిలో చేరతానని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి సీఎం జగన్ తో తనకు ఎటువంటి విభేదాలు లేవని, జగన్ తనకు రెండుసార్లు సీటు కేటాయించారని, తాను ఒకసారి ఓటమి చెంది మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు. ఎప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు చేశానని, తను వైఎస్ఆర్సిపికి రాజీనామా చేస్తున్నా... సర్పంచులు, ఎంపీటీసీలు, చైర్మన్లు, వార్డు కమిటీ మెంబర్లు కార్యకర్తలు అభిమానులు తన వెంట తరలివచ్చారని తెలిపారు.మరికొద్ది రోజుల్లో కూటమి ప్రభుత్వంలోని పార్టీలో చేరతానని,నియోజకవర్గ అభివృద్ధికి కష్టపడి పనిచేసి, నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని అన్నారు. కాగా పెండం దొరబాబు జనసేన పార్టీలో చేరతారన్న వార్తలు వినిపిస్తున్నాయి. జనసేనలో పిండం దొరబాబు కు కీలకమైన పదవి దక్కనున్నట్లుగా తెలుస్తుంది.ఈ కార్యక్రమంలో పెండెం దొరబాబు వెంట పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, పలు ఆలయాలచైర్మన్లు, కౌన్సిలర్లు, పలువురు నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ మహోత్సవం

**– ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక గోకవరం రోడ్డులో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ పెద్దాపురం వారి ఆధ్వర్యంలో ఉద్యాన శాఖ కాకినాడ జిల్లా నేతృత్వంలో ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ మహోత్సవం 2024 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ మహోత్సవం మన ప్రాంతంలో ఏర్పాటు చేసిన వారిని అభినందిస్తున్నానని కొన్ని అపోహల కారణంగా రైతులు ఈ తోటలు వేయడానికి ముందుకు వచ్చే వారు కాదని నేను మొట్టమొదటిగా 30 సంవత్సరాల క్రితం ఆయిల్ ఫామ్ 12 ఎకరాలు వేయడం జరిగిందని దీనిపై అధ్యయనం కోసం సింగపూర్ కూడా వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎన్ మల్లికార్జునరావు, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి వర ప్రసాద్, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ డిజిఎం ప్రకాష్, ఎస్వీఎస్ అప్పలరాజు, కో లచ్చయ్య దొర, జడ్పిటిసి బిందు మాధవి, మారిశెట్టి భద్రం, దాసరి తమన్న దొర, వీరం రెడ్డి కాశిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, జగ్గంపేట ,గండేపల్లి ఉద్యాన అధికారి లావణ్య, కిర్లంపూడి ఉద్యాన అధికారి శ్రీవల్లి అధిక సంఖ్యలో రైతులు, గ్రామ ఉద్యాన సహాయకులు పామాయిల్ అధికారులు పాల్గొన్నారు.


## రాష్ట్ర బీజేపీ అగ్రనాయకులు మధుకర్జికి స్వాగతం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** మాజీ రాష్ట్ర మున్సిపల్ కౌన్సిల్ ఛాంబర్ అధ్యక్షులు మరియు బీజేపీ నాయకులు డా. గౌరకపూడి చిన్నయ్య దొర నివాసంలో బుధవారం రాష్ట్ర బీజేపీ అగ్రనాయకులు , రాష్ట్ర సంఘటనా మంత్రి, మధుకర్ జి కి స్వాగతం పలికి, వారిని సన్మానిస్తూ శ్రీ వేంకటేశ్వర స్వామి చిత్ర పటం బహుకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చిరుకూరి రామ్ కుమార్ , పెద్దాపురం నియోజకవ్గ ఇన్చార్జి కొక్కిలిగడ్డ గంగరాజు, బీజేపీ పిఠాపురం ఇన్చార్జి కృషం రాజు సామర్లకోట బీజేపీ పట్టణ అధ్యక్షుడు కాటమరెడ్డి ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శి యేలేటి రమేష్, పెద్దాపురం పట్టణ అధ్యక్షులు అల్లు ప్రసాద్, రూరల్ అధ్యక్షులు పోతుల వీర ప్రభాకర్ రావు, సామర్లకోట రూరల్ అధ్యక్షులు టి.గం గబాబుమరియుబీజేపీనాయకులుమరియు కార్యకర్తలు హాజరైనారు.

## పెరవలి అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు

**– ముఖ్య అతిథులుగా ప్రజాప్రతినిధులు**



**పెరవలి, మేజర్ న్యూస్ :** తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా ఆగస్టు 1వ తేదీ నుండి ఏడో తేదీ వరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా పెరవలి అంగన్వాడి సెంటర్లలో ప్రజాప్రతినిధులతో పిల్లల తల్లిదండ్రులతో గర్భిణీలు బాలింతలతో ఈ సమావేశం నిర్వహిస్తున్నామని పెరవలి అంగన్వాడి సూపర్వైజర్ సిహెచ్ లక్ష్మి మేజర్ న్యూస్కి తెలియజేశారు. ఆగస్టు7 వ తేదీ బుధవారం పెరవలి అంగన్వాడీ సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టత గురించి గర్భిణీలకు బాలింతలకు వివరించారు.తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో ఈ విధమైన సమావేశాలు నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టిస్తే కలిగే రోగ నిరోధక శక్తిని తల్లిపాలు పట్టించడం వల్ల కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వై జర్ సిహెచ్ లక్ష్మితో పాటుతెలుగుదేశం జిల్లా కార్యదర్శిబొడ్డు రామాంజ నేయులు,గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు మాణిక్ రెడ్డి మురళీకృష్ణ,పంపన మావొళ్ళు,ఆకుల సూర్యనారా యణ, జనసేన మండల అధ్యక్షులుపిప్పర రవి కుమార్,గ్రామ జనసేన అధ్యక్షులుమారిశెట్టి రాంబాబు, ఎమ్మెస్కే బిందు, ఏఎన్ఎం సుధ,హెల్త్ సూపర్వైజర్ రాణి, అంగన్వాడి కార్యకర్తలుతెలగా రెడ్డి అమ్మాజీ, రాపాక సుజాత, కాకర్లమూడి విచిత్ర కుమారి,పాల లక్ష్మి, చెట్టే విశాలి అంగన్వాడి సహాయకురాలు దుర్గ, విజయ, నాగవేణి,రఘు భాయ్, సావిత్రి పాల్గొన్నారు.